# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
20.07.2025

24 క్యారెట్లు 10,004.00 | కిలో వెండి 1,26,000 | 31 °C | సంపుటి:3 | సంచిక:202

www.vishalabharati.com


## వర్షానికి కుప్పకూలిన భారీ ట్రాన్స్ఫార్మర్



**కుసాయిగూడ, విశాలభారతి:**
కుషాయిగూడలో తప్పిన పెను ప్రమాదం. శనివారం సాయంత్రం నుండి వర్షం దంచి కొట్టడంతో కాప్రా సర్కిల్ లోని ఏఎస్ రావ్ నగర్ డివిజన్లో ఓ భారీ ట్రాఫార్మర్ కుప్పకూలిపోయింది. ఏఎస్ రావ్ నగర్ డివిజన్, మహేష్ నగర్, రాథిక సిగ్నల్ సమీపంలోని మెయిన్ రోడ్డులో సెల్లార్ తీస్తున్నారు. సెల్లార్ తీసే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండడంతో కురిసిన భారీ వర్షానికి సెల్లార్ లోపలికి కూలిపోయింది ట్రాన్స్ఫార్మర్. దానితో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అదే రోడ్డు మీద పడినట్లైతే ఘోర ప్రమాదం జరిగేదంటున్నారు. అలాగే సెల్లార్ను అనుకొని ఓ పెట్రోల్ బంక్, ప్రైవేట్ హాస్టల్, హెూటల్ ఆనుకుని ఉన్నాయి.

2 లో



### సీఎం రేవంత్ రెడ్డిని తిడితే
## రక్తం మరిగిపోతోంది: జగ్గారెడ్డి

- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రెస్ మీట్
- జగ్గారెడ్డి బీఆర్ఎస్ పైనా, కేటీఆర్ మీదా హాట్ కామెంట్స్
- పాలనపై మీటింగ్ పెట్టేందుకు సిద్ధమా కేటీఆర్
- చర్చకు మీ ఫ్యామిలీ రెడీ అయితే, మా కాంగ్రెస్ ఫ్యామిలీ రెడీ
- ఎమ్మెల్యే అయ్యాక కూడా దొడ్డు బియ్యమే తిన్నాను
- బీఆర్ఎస్ నాయకులకు పాములతో పనిష్మెంట్
- కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో మాకు అధికారం

సీఎం రేవంత్ రెడ్డిని తిడితే తన రక్తం ఉడుకుతోందన్నారు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. గాంధీ భవన్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో జగ్గారెడ్డి బీఆర్ఎస్ పైనా, కేటీఆర్ మీదా హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పాలనపై సిద్దిపేట, సిరిసిల్లా, గజ్వేల్ లో మీటింగ్ పెట్టేందుకు సిద్ధమాని జగ్గన్న.. కేటీఆర్ ను సవాల్ చేశారు. చర్చకు మీ ఫ్యామిలీ రెడీ అయితే, మా కాంగ్రెస్ ఫ్యామిలీ రెడీ అంటూ ఛాలెంజ్ చేశారు. మీటింగ్ ఖర్చు రేవంత్ రెడ్డి భరిస్తారని చెప్పారు. 'సీఎం రేవంత్ రెడ్డిని నేను ఒప్పిస్తాను. బీఆర్ఎస్ నేతలు చర్చకు వస్తారా? ఏ శాఖపై చర్చ చేద్దామో చెప్తే ఆ మంత్రిని చర్చకు ఒప్పిస్తాను. ఎమ్మెల్యే అయ్యాక కూడా నేను దొడ్డు బియ్యమే తిన్నాను. కేసీఆర్ పాలన 'ఆహా నా పెళ్ళంట' సినిమాలో కోట శ్రీనివాస్ తిన్న కోడి లాగా ఉండేది. చదువు అంటే భవిష్యత్తు కాబట్టే మా ప్రభుత్వం పిల్లల చదువుపై ఖర్చు చేస్తున్నాం. కేటీఆర్ ను చూస్తే జాలిగా ఉంది.' అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో:

2 లో



## టీ కాంగ్రెస్‌లో కుంపటి రాజేసిన
# సీఎం రేవంత్

రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇలా ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకమన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుందని చెప్పుకొచ్చారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో:

- 2034 వరకు తానే సీఎంగా ఉంటానని రేవంత్ రెడ్డి ప్రకటన
- ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్
- రేవంత్ ప్రకటన కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకం
- ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది
- నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు
- ఈ ఘటన రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది

2 లో



# బండి వర్సెస్ ఈటెల.. బీజేపీలో బ్లాస్ట్..!

- బీజేపీలో బండి సంజయ్ వర్సెస్ ఈటెల
- బండి సంజయ్ వ్యాఖ్యలకు ఈటెల కౌంటర్
- ఇకపై స్ట్రెయిట్ ఫైట్ ఉంటుంది
- కడుపులో కత్తులు పెట్టుకున్న వారితో పోరాటమే
- అవమానాలను ఎదుర్కొనే ఈ స్థాయికి ఎదిగాను
- కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ బీజేపీలో బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య విభేదాలు ముదురుతున్నాయి. హుజూరాబాద్‌లో ఓటమిపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఈటెల కౌంటర్ ఇచ్చారు. తన నియోజకవర్గంలో కొందరు వ్యతిరేకంగా పనిచేయడం వల్లే ఓట్లు తగ్గాయని బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై స్పందించిన ఈటెల, ఇకపై స్ట్రెయిట్ ఫైట్ ఉంటుందని, అవమానాలను ఎదుర్కొనే ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకున్న వారితో పోరాడటమేన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

మిగతా 2 లో



### ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు
# సిట్ నోటీసులు

తెలంగాణను కుదిపేస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసు

- ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు
- బీఆర్ఎస్ ఫోన్ హ్యాక్ చేస్తోందంటూ ఆయన ఆరోపణలు
- కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి గతంలో ఫిర్యాదు
- జూలై 14న సిట్ ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు
- బీఎస్పీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన ప్రవీణ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణను కుదిపేస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త పరిణామం చోటు చేసుకుంటుంది. మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. అయితే తమ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని చెప్పగా.. ఆయన స్పందించలేదని

మిగతా 2 లో

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.. మేడిన్ కాజీపేట

- - కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ దశాబ్దాల కల
- - 2025 డిసెంబర్ నాటికి సివిల్ పనులు పూర్తి
- 2026 నుంచి ఉత్పత్తి ప్రారంభిస్తాము
- మూడు వేల మందికి ఉపాధి లభిస్తుంది
- వరంగల్‌కు ఎయిర్‌పోర్టు కూడా వస్తుంది
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి జి. కిషన్
- దేశంలోనే అతి పెద్ద రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్



విశాలభారతి, స్టేట్ బ్యూరో: కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది దశాబ్దాల కల. ఈ కలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిజం చేశారని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. శనివారం వరంగల్‌లో పర్యటించిన అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో కలిసిహెూకాజీపేట

మిగతా 2 లో

విశాలభారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
20.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## వర్షానికి కుప్పకూలిన భారీ ట్రాన్స్ఫార్మర్

**(మొదటి పేజీ తరువాయి)**

రానున్న రోజుల్లో ఈ సెల్లార్ వల్ల హెూటల్ కి, పెట్రోల్ బంక్ కి, హాస్టల్ కి పెనుప్రమాదం ఉంటుందని స్థానికులు అంటున్నారు. ట్రాన్స్ ఫారం కూలిపోయిన విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ సిబ్బంది పవర్ ని ఆపేసి, మరమ్మత్తులు చేస్తున్నారు. వర్షా కాలంలో ఎక్కడ కూడ సెల్లార్లు త్రవ్వ కూడదని గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసి అధికారులు ఆర్డర్లు పాస్ చేశారు. అయినా నిబంధనలకు విరుద్ధంగా తీస్తున్న సెల్లార్ కి పర్మీషన్ లు ఉన్నాయా, ఉన్నా వర్షా కాలంలో ఎందుకు పనులు నిర్వహిస్తున్నారని, హాస్టల్ బిల్డింగ్ కి ఎటువంటి ప్రమాదం జరకుండా ఉండాలని సిమెంట్ తో ఒక లేయర్ కూడా వేశారు. అది ప్రమాదమని తెలిసే సెల్లార్ త్రవ్వుతున్నారని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. చూడాలి జీహెచ్ఎంసి సంబంధిత అధికారులు నిర్మాణదారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో..

# టీ కాంగ్రెస్‌లో కుంపటి రాజేసిన సీఎం రేవంత్

- 2034 వరకు తానే సీఎంగా ఉంటానని రేవంత్ రెడ్డి ప్రకటన
- ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి
- - కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్
- రేవంత్ ప్రకటన కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకం
- ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది





తెలంగాణ కాంగ్రెస్ ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరని ట్వీట్ చేశారు. కోమటిరెడ్డి ట్వీట్ రాజకీయవర్గాల్లో సంచలనంగా మారింది.

**అసలు సీఎం రేవంత్ ఏమన్నారంటే..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించారు. జటప్రోలులో ప్రతిపాదిత యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. పాలమూరు జిల్లా బిడ్డనైన తాను పదేండ్ల వరకు సీఎంగా ఉండడం ఖాయమని చెప్పుకొచ్చారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్న ఆయన తాము చేసే మంచి పనుల గురించి చెబుతుంటే కుమిలి కుమిలి ఏడవాలంటూ కామెంట్స్ చేశారు. కేసీఆర్ కడుపులో మంట పెట్టుకొని కళ్లల్లో నీళ్లు కారుస్తున్నాడంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

ముఖ్యమంత్రిగా తానే పదేళ్లు ఉంటానని రేవంత్ రెడ్డి ప్రకటించుకోవటం చర్చనీయాంశంగా మారింది. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీనే పదేళ్ల వరకు అధికారంలోకి ఉంటుందని చెప్పుకొచ్చిన రేవంత్ రెడ్డి%శా% తాజాగా నేను పదేళ్ల వరకు సీఎంగా ఉంటానంటూ చెప్పటంతో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి స్పందించారు. ఈ తరహా ప్రకటనలు కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఇక గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఎన్నికైన సమయంలోనూ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆయన అవినీతిపరుడని అలాంటి వ్యకి నేతృత్వంలో పార్టీ కోసం ఎలా పని చేస్తామని కూడా ప్రశ్నించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే పార్టీ మారిన రాజ్ గోపాల్ రెడ్డి బీజేపీలో చేరారు. పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత సాధారణ ఎన్నికల సమయంలో తిరిగి కాంగ్రెస్ లో చేరి మునుగోడు ఎమ్మెల్యేగా మరోసారి గెలిచారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో మంత్రి పదవిపై రాజ్ గోపాల్ రెడ్డి గంపెడు ఆశలు పెట్టుకున్నారు. బహిరంగగానే తన మనసులోని మాటను కూడా చెప్పారు. తనకు పదవి ఇవ్వాలని కోరారు. అయితే పదవి రాకుండా జిల్లాకు చెందిన సీనియర్ నేత అడ్డుకుంటున్నారని కూడా వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే! ఇదిలా ఉండగానే తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వటంతో.. రాజ్ గోపాల్ రెడ్డి తీరు మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# బండి వర్సెస్ ఈటెల.. బీజేపీలో బ్లాస్ట్..!





తెలంగాణ బీజేపీలో బండి సంజయ్ వర్సెస్ ఈటెల వ్యవహారం రోజురోజుకు ముదురుతోంది. ఒకరి మీద మరొకరు బాహాబాహీగా విమర్శలు చేసుకుంటున్నారు. వైఎస్సార్, కేసీఆర్ లాంటోళ్లతోనే కొట్లాడానని.. తానెవ్వరికీ భయపడేదే లేదు అంటూ ఈటెల రాజేందర్ అన్నారు. హుజురాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఈటెల ఇవాళ కౌంటర్ ఇచ్చారు.

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఈరోజు తన నివాసంలో కార్యకర్తలతో మాట్లాడారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా చాలా మంది పనిచేశారని, కేవలం ఇక్కడ మాత్రమే ఓట్లు తగ్గాయని బండి సంజయ్ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో శామీర్‌పేటలోని ఈటెల ఇంటికి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి ఈటెల మాట్లాడుతూ ఇక నుంచి స్ట్రయిట్ ఫైటే ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉందన్నారు.

రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు దాటి తాను ఈ స్థాయికి ఎదిగానని ఈటెల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ఆ రోజు కూడా తన విషయంలో అవమానించారని.. కానీ హుజూరాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారన్నారు. తన పక్షాన నిలిచిన కార్యకర్తలను కూడా తాను కాపాడుకుంటానని ఈ సందర్భంగా ఆయన మాటిచ్చారు. హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని, దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి వచ్చి దేశ ప్రధాని నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఈటెల గుర్తు చేశారు.

శత్రువుతో అయినా కొట్లాడొచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకునే వారితో పోరాడలేమంటూ బండిని ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. బీజేపీ అన్ని రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుంటారని తాను ఈ పార్టీలోకి వచ్చానని చెప్పారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని, తనకు తెలియని వారే లేరన్నారు. వీరుడు ఎక్కడా భయపడడని.. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని, ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అంటూ విమర్శించారు. హుజూరాబాద్ గడ్డ మీద తన అనుచరులు ఉంటారని.. సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని చెప్పారు. ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తారని.. మనమంతా దేశం కోసం, ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## నేరాల నియంత్రణకై సీసీ కెమెరాల ఏర్పాటు



**కూకట్ పల్లి, విశాలభారతి:**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను గుర్తించటంలో సిసిటీవీలు కీలకమని వాటిని అందరూ తమ సముదాయాలలో ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిరినగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 27 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ని స్కూల్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు పాల్పడేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ శ్రీకాంత్, టీచర్లు, పోలీస్ సిబ్బంది ఇఫ్తాకార్, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని తిడితే రక్తం మరిగిపోతోంది: జగ్గారెడ్డి



మహిళలను మీటింగుకు పిలిచి ఉచిత బస్సు వల్ల ఉపయోగముందా లేదా అని అడుగుదామని జగ్గారెడ్డి కేటీఆర్ ని సవాల్ చేశారు. బీఆర్ఎస్ నాయకులను శరీరమంతా భూమిలో పాతి పెట్టి పాములు వదిలే పనిష్మెంట్ ఇవ్వాలని జగ్గారెడ్డి అన్నారు. 'ఏం తప్పు చేశామని సీఎం రేవంత్ ను, కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారు? ఉచిత బస్సు వల్ల మహిళలకు ఉపయోగం జరిగిందా లేదా అని సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గంలో అడుగుదామా? తెలంగాణ ప్రజలు రాహుల్ నాయకత్వంపై, కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో మాకు అధికారం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతోంది. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వాన్ని తిట్టడానికి అనేక కారణాలున్నాయి. లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేండ్లు చేసారు. ముస్లింలకు, ఎస్టీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మోసం చేసారు. పేదలకు ఇండ్లు ఇస్తామని పిట్ట కథలు చెప్పి ఇవ్వలేదు. మల్లన్న సాగర్ రైతుల వీపులు పగలకొట్టారు. పదేండ్లు భయంకర, దుర్మార్గ, నికృష్ట పాలన కొనసాగింది. గొంతు విప్పితే గొంతు నొక్కే నీచమైన పరిపాలన కేసీఆర్ చేసారు. దుర్మార్గపు పాలన చేసారు కాబట్టే ప్రజలు, కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ప్రభుత్వాన్ని తిట్టారు. నలుగురు మంత్రులను ఒప్పిస్తాను సిరిసిల్లాలో మహిళలతో మీటింగ్ పెట్టుకుందాం కేటీఆర్ సిద్ధమా? ఒకటో తారీఖున జీతాలు, పెన్షన్లు ఇస్తున్నాం. 23 వేల కోట్ల రూపాయల మేర రుణమాఫీ చేశాం. ప్రతి క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ఇచ్చాం.' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

కేటీఆర్ సంగతేందో చూద్దాం జగ్గన్న అని రేవంత్ అంటే నేను టెంప్ట్ కాకుండా ఉండగలనా? అని చెప్పిన జగ్గారెడ్డి.. 'నేను, రేవంత్ అటాకింగ్ లనే అటాకింగ్ చేసి వచ్చిన వాళ్ళం. అనవసరంగా రేవంత్ ను రెచ్చగొట్టకు. రేవంత్ మూడ్ పాడైతే కేటీఆర్ ఇంట్లో నుండి బయటకి రాలేడు. తోపులంతా మా దగ్గర ఉన్నారు. మగాడివైతే రా అని కేటీఆర్ అన్నాడు.. ఆ డైలాగ్ కేటీఆర్ కి సెట్ కాదు. సీరియస్ డైలాగ్స్ కేటీఆర్ కి సెట్ కావు. కేటీఆర్ వాడింది మా డైలాగ్. రేవంత్ రెడ్డిని మగాడివైతే రా అని అనగలరా? రేవంత్ సీరియస్ గా తీసుకొని వస్తే కేటీఆర్ గుండెకు నిద్ర పడుతదా? కేటీఆర్ సంగతేందో చూద్దామని రేవంత్ సెక్యూరిటీని పక్కన పెడితే కేటీఆర్ పరిస్థితి ఏంటి? రేవంత్ వస్తే తట్టుకునే గట్స్ కేటీఆర్ కి ఉన్నాయా? మేం అపోజిషన్లో ఉన్నప్పుడే పోలీసులను అదరగొట్టాం. రేవంత్ ను అరెస్ట్ చేసేందుకు నీ చెంచాలను రేవంత్ బెడ్ రూం లోకి పంపినప్పుడు.. తెలంగాణ ఉద్యమంలో సంగారెడ్డికి వస్తే అడ్డుకుంటానని కేసీఆర్ కు సవాలు చేశా. 12 గంటల పాటు కేసీఆర్ నా బార్డర్ దాటలేకపోయారు.' అని జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.

## వాసవీ హాస్పిటల్ ఫౌండర్ కిషన్ సేవలు మరువలేనివి



**ఎల్బీనగర్, విశాలభారతి:**

వాసవీ హాస్పిటల్ ఫౌండర్ చైర్మన్ కిషన్ సేవలు మరువలేనివి అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నాగేందర్ కిషన్ పంపటి హాల్ లో జరిగిన పి. కిషన్ 93 వ జయంతి సందర్భంగా వాసవి హాస్పిటల్ లోని డాక్టర్స్, నర్స్ అలాగే హాస్పిటల్ ఫౌండేషన్ డే లో ఆయన హాజరై వారికి సన్మానం చేయడం జరిగింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. వాసవీ హాస్పిటల్ ద్వారా అనేక మందికి ప్రయోజనం కలుగుతుందని ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి హాస్పిటల్ చీఫ్ అడ్వైజర్ పద్మ శ్రీ గల్లి రమేశ్ , హాస్పిటల్ చైర్మన్ కోతూరు జయ ప్రకాష్ రామ్ , లైఫ్ టైం చైర్మెన్ గంజి రాజమౌళి గుప్త , పంపటి నాగేందర్ , వాసవి సేవకేంద్రం ప్రెసిడెంట్ కొల్పూరి రమేష్ , ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి దయాకర్ గుప్త , జయ దేవ్, దయాకర్, క్రినయ్య , డాక్టర్స్ హాస్పిటల్ ట్రస్టు మెంబెర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..
## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు



**(మొదటి పేజీ తరువాయి)**

తెలుస్తోంది. తనకు సిట్ నుంచి నోటీసులు అందాయన్న విషయాన్ని ప్రవీణ్ కుమారే నేరుగా ట్విటర్‌లో తెలిపారు.

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హెూదాలో ఉన్న సమయంలో తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందంటూ ఆయన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతున్న విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి గతంలో ఫిర్యాదు కూడా చేశారు. ఇదే విషయంలో జూలై 14న సిట్ ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు అందజేసింది. అయితే, ఇప్పటి వరకు ఆయన స్పందించలేదు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో వాంగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలంటూ సిట్ అధికారులు పేర్కొన్నారు.

ఐపీఎల్‌గా 26 ఏళ్లపాటు సేవ అందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 2021, జూలై 20న స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకున్నారు. 1995 బ్యాచ్ ఐపీఎస్ అయిన ఆయన అడిషినల్ డీజీపీగా బాధ్యతలు కూడా నిర్వర్తించారు. జూలైలో వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించిన ఆయన ఆగస్టులో బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. 2023లో సిర్పూర్ అసెంబ్లీ స్థానానికి కూడా పోటీ చేశారు. 2024 మార్చి 16న బీఎస్పీకి రాజీనామా చేసి 18వ తేదీన బీఆర్ఎస్‌లో చేరారు.

గతంలో ఇదే బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేయడంతో, ఇప్పుడు సిట్ అధికారులు వాంగ్మూలం ఇవ్వాలని పిలిచారు. ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉండటంతో తమ పార్టీకి వ్యతిరేకంగానే వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతోనే సిట్ కార్యాలయానికి వెళ్లడం లేదని తెలుస్తోంది.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటికే 600కు పైగా బాధితుల నుంచి సిట్ అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలతో పాటు పలువురు ప్రముఖులను కూడా సిట్ ప్రశ్నించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును కూడా సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.



## రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..
# మేడిన్ కాజీపేట

**(మొదటి పేజీ తరువాయి)**

రైల్వే కోచ్ ఫ్యాక్టరీహెూ పనులను పరిశీలించారు. ఈ పర్యటన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.

కోచ్ ఫ్యాక్టరీ పురోగతి..కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌హెూమాట్లాడుతూ.. 2025 డిసెంబర్ నాటికి రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ సివిల్ నిర్మాణ పనులు పూర్తిగా పూర్తవుతాయని తెలిపారు. 2026 నుంచి ఇక్కడ ఇంజన్లు, బోగీలు, మెట్రో రైళ్లతో సహా వివిధ రకాల రైల్వే ఉత్పత్తుల తయారీ మొదలవుతుందని స్పష్టం చేశారు. దేశంలోనే అతి పెద్ద రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదిహెూదేశ రైల్వే రంగానికి, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికిహెూఒక మైలురాయి కానుంది.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 40 ఏళ్ల ఓరుగల్లు ప్రజల కల ఈ ప్రాజెక్ట్‌తో సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. కాజీపేటకు వ్యాగన్ తయారీ, కోచ్‌ల తయారీ, ఓవర్ హాలింగ్.. ఇలా మూడు యూనిట్లను మంజూరు చేశామని తెలిపారు. దీని ద్వారా సుమారు మూడు వేల మందికి నేరుగా ఉపాధి లభిస్తుందని.. పరోక్షంగా మరికొందరికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ స్థానిక ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతం ఇస్తుంది.

ఓరుగల్లు అభివృద్ధికి కేంద్రం నిబద్ధత..కిషన్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ.. ఓరుగల్లు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించిందని, మోదీ గ్యారంటీ అంటే అది తప్పకుండా నెరవేరుతుందని పునరుద్ఘాటించారు. త్వరలో వరంగల్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఎయిర్‌పోర్టు వస్తుందని కూడా హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ.. మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారో తెలుసుకోవాలంటే వరంగల్‌కు వచ్చి చూడాలని సూచించారు. వరంగల్ అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ పూర్తి నిబద్ధతతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కోచ్ ఫ్యాక్టరీతో కాజీపేట ప్రాంతం పారిశ్రామికంగా.. ఆర్థికంగా గణనీయంగా అభివృద్ధి చెందుతుందని.. రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని ఆశిస్తున్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో చేరిన చిగురు సాయి ప్రసాద్ యాదవ్

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్**

**మల్కాజిగిరి, విశాల భారతి:**

స్టేల్ లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలు చూసి ప్రజలు విసుగెత్తి ఉన్నారని, వచ్చే గవర్నమెంట్ బీఆర్ఎస్ అని ప్రతి గుర్తు పెట్టుకోవాలని గౌతం నగర్, మల్లిఖార్జున నగర్ కి చెందిన సాయి ప్రసాద్ అన్నారు. కేటీఆర్ అడుగుజాడల్లో నడవాలని పార్టీలో చేరానన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, స్థానిక నాయకత్వానికి సపోర్టుగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్లాలని, కేటీఆర్ సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత, సీనియర్ నాయకులు రాము యాదవ్, సురేష్, సాయి కృష్ణ, జై కృష్ణ, నిఖిల్, కార్తీక్, భాను, జాన్, సంజు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
20.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఎల్ ఓసి అందజేసిన వినయ్ కుమార్ రెడ్డి



**ఆర్మూర్, విశాలభారతి:**
మండలం మంథని గ్రామానికి చెందిన ద్యాగల భువనేశ్వర్ గుండె జబ్బుతో బాధపడుతు సర్జరీ కోసం నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ రెడ్డికి విన్నవించడంతో వెంటనే శాస్త్ర చికిత్స కోసం స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలను అతని భార్య సువర్ణకు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ కార్యాలయంలో అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎల్ఓసి కాపీ ఇప్పించిన పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందిస్తాం



**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండలంలో నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ముందుగా వన మహోత్సవం సందర్భంగా రైతు వేదిక మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు వాజేడు మండలంలో నూతనంగా 9 43 కార్డులు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. గత పదేళ్ల ప్రభుత్వంలో ఏనాడు కూడా పేదవాడికి రేషన్ కార్డులు ఇవ్వడం గానీ యాడ్ చేయడం గానీ జరగలేదని. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు రేషన్ కార్డు కలిగి ఉండాలని అదేవిధంగా సన్న బియ్యం తో భోజనం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా మహిళలకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని డ్వాక్రా సంఘాలుగా ఏర్పడి మహిళలు వడ్డీ లేని రుణాలు పొందాలని ఆయన అన్నారు అంతేకాదు ఈ ఏడాది వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పేరుతో ఎకరానికి రెండు దఫాలుగా 6000ల చొప్పున 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి విద్యుత్ బిల్లు లేకుండా ఉచితంగా కరెంటు అందించడం జరుగుతుందన్నారు మహిళలకు ఉచిత బసౌకర్యం కల్పిస్తూ మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుందని అదేవిధంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇంద్రమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సయ్యద్ షఫీద్దీన్ హుస్సేన్. తాసిల్దార్ శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య ఎంపీడీవో శ్రీకాంత్, ఆర్ ఐ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. పోతరాజుల విన్యాసాలు, చిన్నారుల నృత్యాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. బోనాల పండుగ విశిష్టతను ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి రామ గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మాధురి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చైతన్యం వైపు ముందడుగు..



**మహబూబాబాద్, విశాల భారతి:**
మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో పదిరోజుల పాటు నిర్వహించిన “హర్ వాయిస్ దిశ” శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది. 159 మంది విద్యార్థినులు పాల్గొన్న ఈ శిబిరం ద్వారా లైంగికత, హక్కులు, మానసిక ఆరోగ్యం, లింగ సమానత్వం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. కథలు, నాటికలు, చర్చలు, పాటలతో కూడిన శిక్షణ ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించారు. చివరిదినం విద్యార్థుల ప్రదర్శనలతో ముగిసిన ఈ శిబిరం వారికి ధృవపత్రాలతో పాటు సామాజిక మార్పు దూతలుగా మారే అవకాశం కల్పించింది.

## ప్రకృతి ధ్వంసానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



**సీరోల్, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం కొత్తూరు (సి) గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్డుపక్కన ఉన్న పలు పెద్ద చెట్లు, సంబంధిత అధికారుల అనుమతి లేకుండానే నరికివేయబడ్డాయి. గ్రామానికి చెందిన మలిశెట్టి వేణు అనే వ్యక్తి ఈ చెట్లను ఇతర ప్రాంతానికి చెందిన చెట్ల వ్యాపారులకు విక్రయించినట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి వెళ్లి వ్యాపారులను నిలదీశారు. వారంతా గ్రామ సర్పంచ్ అనుమతితోనే చెట్లు నరికామని తెలిపారు. నరికి వేసిన చెట్ల కుండలను తీసుకెళ్లే ప్రయత్నాన్ని గ్రామస్తులు అడ్డుకొని వాటిని గంగమ్మ గుడి వద్ద వేసారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శికి తెలియజేశారు. చెట్ల రక్షణకు బాధ్యత ఉన్న అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడం ఆందోళనకరం. ప్రజల ఆస్తిని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం నేరం. ప్రకృతిని హానిచేసే ఇటువంటి చర్యలపై తక్షణమే విచారణ జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కోకాపేటలో కూల్చివేతలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేటలో అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొందరు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో స్థానికుల నుంచి ఫిర్యాదు అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక శనివారం ఉదయం భారీ బందోబస్తు మధ్య జెసిబి లతో అక్కడికి చేరుకున్నారు. ఆక్రమణదారులకు, అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు రంగప్రవేశం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆక్రమదారులను పోలీసులు ఈడ్చివేసి కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక మాట్లాడుతూ.. ఆక్రమణలు చేపడితే ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. నిబంధనల మేరకే నిర్మాణాలు చేపట్టాలన్నారు.

## ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**ఆర్మూర్, విశాల భారతి:**
ఆర్మూర్ మండలంలోని పిప్రి సమీపంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్ బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న కామారెడ్డి జిల్లా నిజం సాగర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ ( 17) కళాశాల వెనుక ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం సంతోష్ ఉదయం కళాశాల గ్రౌండ్ లోనే వాకింగ్ రన్నింగ్ ఎక్సర్సైజులను పూర్తి చేశాడు. ఫ్రెషప్ కావడానికి తన గదిలోకి వెళ్లిన సంతోష్ టవల్ తీసుకొని వెనుక వైపు ఉన్న కాంపౌండ్ వాల్ దూకి బయటకు వెళ్లాడు. కాలేజీకి సమీపంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంతోష్ వారం రోజుల క్రితమే కళాశాలకు వచ్చినట్టు తెలిసింది. పోస్ట్ మార్టం కొరకు మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాలేజీ ప్రిన్సిపల్, పి ఈ టి నిర్లక్ష్యం వలన మృతి చెందినట్లు మృతుని అన్న శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### మత్తు మందు ఇచ్చి మూడు గోవులను ఎత్తుకుపోయిన దుండగులు

**మల్కాజిగిరి, విశాలభారతి:**
మత్తు మందిచ్చి మూడు గోవులను ఎత్తుకెళ్లిన ఘటన మల్కాజిగిరి పోలిస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలి, శ్రామిక నగర్ లో పాల వ్యాపారం చేసే సుధాకర్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో నివసిస్తూ, కొన్ని గోవులను పెంచేవాడు. అయితే శుక్రవారం రాత్రి గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు మూడు గోవులకు మత్తు మందు ఇచ్చి, ఓ కారులో తీసుకు పోయారని బాధితుడు సుధాకర్ పోలీసుల కు శనివారం కంప్లైంట్ చేశాడు. బాధితు ని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్తెలిపారు.



## స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్‌లో పండుగ వాతావరణం



**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో కొత్తగా ప్రారంభమైన స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ ఈ ఏడాది బోనాల ఉత్సవాన్ని గ్రామీణ వైభవానికి నిదర్శనంగా, సంస్కృతికి అద్దం పట్టేలా నిర్వహించింది. విద్యార్థినులు అమ్మవార్ల వేషాలలో, విద్యార్థులు పోతురాజులుగా రంగుల్లో మునిగిపోయారు. మంగళ వాయిద్యాల నాదంతో స్కూల్ ఆవరణ స్వర్గధామంలా మారింది. విద్యార్థుల చేతతడితో తయారైన రంగవల్లులు, బతుకమ్మల అలంకరణలు, బోనాల నిర్మాణాలు, దొమ్మెరల రేకలు స్కూల్‌ను పల్లె వాతావరణంలోకి తీసుకెళ్లాయి. తెలంగాణ పాటలు, అమ్మోరు నినాదాలు, జానపద నృత్యాలు విద్యార్థుల కళ్లల్లో భక్తి వెలిగించాయి. ఇది కేవలం ఉత్సవంగా కాకుండా, విద్యార్థుల మనోభావాలను, సాంస్కృతిక విలువలను ఎదిగించాలనే సంకల్పంతో నిర్వహించారు. ఈ ఉత్సవంలో విద్యార్థుల సృజనాత్మకత అద్భుతంగా బలపడింది. చిన్నారుల చేతివల్ల ఏర్పడిన చిత్రలేఖనాలు %-% అమ్మవార్ల బోనాలు మోసే దృశ్యాలు, పోతురాజుల ఊరేగింపులు, పల్లె జీవితం విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల గోడలు పిల్లల చిత్రలేఖనాలతో మాయాగారంలా మారాయి. తల్లిదండ్రులు ఈ దృశ్యాన్ని చూసి కళ్లతో చూసే కలలా ముచ్చటించారు. ప్రిన్సిపాల్ దాసరి మధు వ్యాఖ్యానిస్తూ, “ఇలాంటి పండుగలలో పిల్లలు కళ, సాంస్కృతికం, సమాజం గురించి నేర్చుకుంటారు. వారిలో సార్థకమైన మార్పు తీసుకురావాలంటే ఇలాంటి అనుభవాలే బలంగా నిలుస్తాయి” అన్నారు. స్వంతంగా రూపొందించిన బోనాలు, బతుకమ్మలతో విద్యార్థులే శిల్పులు అన్న భావన కలిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్ర మౌళి ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పట్టని అధికారులు

- అధికారులు ఈ సమస్య పై తక్షణ చర్యలు తీసుకోవాలి
- పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బిజెపిసీనియర్ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ఆరో వార్డు నందు నిత్యం రహదారి పైనే చెత్తను డంప్ చేస్తూన్నా పారిశుద్ధ కార్మికులు రహదారి పైన ప్రయాణించే ప్రయాణికులకు ఈ ప్రాంతంలో చెత్త చేయడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బిజెపి సీనియర్ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ అన్నారు,ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ నందు పారిశుద్ధ కార్మికులు నిత్యం రోడ్డుపైనే చెత్తను డంప్ చేస్తూ ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ గా మారుస్తున్నారని ప్రజా నివాసలు ఉన్నచోట ఇలా చెత్తను వేయడం సరికాదని పలుమార్లు అధికారులకు ఈ విషయంపై తెలియపరచిన ఎటువంటి చర్యలు తీసుకుపోగా ఈ విషయాన్ని పెడచెవిన పెడుతూ ఉన్నారని, ఈ ప్రాంతంలో చెత్తను డంప్ చేయడం సరికాదని ప్రజా నివాసాలకు దూరంగా ఉండే ప్రాంతాల్లో చెత్తను డంపింగ్ చేసుకోవాలని, పెద్ద అంబర్ పేట హైవేకు నిత్యం ప్రజలు ప్రయాణం చేస్తున్న ఈ రహదారి పైన ఇలా చెత్తను వేయడం వల్ల ఈ స్థలం నుండి వచ్చే దుర్వాసన భరించలేనిది దీనివల్ల అటువైపు వెళ్లే వారికి శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా మారుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు అనారోగ్య బారిన పడుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఇది ప్రజా ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారుతుందని ప్రజల ఆరోగ్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యతగా ఈ సమస్యను పరిష్కరించడానికి డంపింగ్ యార్డ్ గా ఉపయోగిస్తున్న ఈ స్థలాన్ని వెంటనే ఇక్కడ నుండి తొలగించాలని అన్నారు,ప్రజా ల ఆరోగ్యానికి హాని కలిగించే ఈ డంపింగ్ యార్డ్ ను ప్రజా నివాసాలకు దూరంగా ఉండే ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేశారు,ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ తో పాటు ఉన్నత అధికారులు దృష్టి సారించి తక్షణమే ఈ సమస్యపై తగిన పరిష్కారం చూపాలని కోరారు.



## సాంకేతిక సమస్య.. టేకాఫ్ వెంటనే తిరిగి వచ్చిన విమానం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
పుకెట్ వెళ్లాల్సిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే తిరిగి వచ్చింది. ఈ సంఘటన శనివారం ఉదయం జరిగింది. విమానాశ్రయ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం. శనివారం ఉదయం హైదరాబాదు నుంచి పుకెట్ వెళ్లాల్సిన ఫ్లైట్ ఉదయం ఆరు గంటల 49 నిమిషాలకు 98 మంది ప్రయాణికులతో బయలుదేరింది. విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు పైలెట్ 6.49 గంటలకు గుర్తించాడు. దీంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ విమానాశ్రయానికి మళ్ళించాడు. 6 గంటల 57 నిమిషాలకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
20.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## నగరపాలక సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరం



**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కమిషనర్ ఎస్ శైలజ ఈ క్యాంప్ డాక్టర్ ప్రణీత పర్యవేక్షణలో ప్రాథమిక పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారిని శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేస్తారు. ఐ క్యాంప్ ను మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. అనంతరం మెప్మా వారు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లను కమీషనర్ శైలజా గారితో కలసి పరిశీలించడం జరిగినది. కార్యక్రమములో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవులు, మేనేజర్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మెప్మా సి. ఓ. భార్గవి, మున్సిపల్ స్టాఫ్, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కొట్టుకునుడే సాంప్రదాయం అంటే కొట్టుకుందాం

- తలసాని శ్రీనివాస్ యాదవ్
- మరో నయీంలా మైనంపల్లి వ్యవహరిస్తున్నారు
- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్.
- బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేయడం పిరికి చర్య
- మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి
- బీసీలపై దాడులు చేస్తే ఊరుకోము
- మాజీ మంత్రి గంగుల కమలాకర్



**మల్కాజిగిరి, విశాలభారతి:**
రాజకీయాలలో గెలుపోటములు సహజమని, మల్కాజిగిరి ఎమ్మెల్యే గా మర్రి రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించుకున్నారని, బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం దేశంలో ఎక్కడాలేదని, బోనాల పండుగలు జరుపుకునేవారు చందాలు వసూలు చేయవద్దని బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అల్వాల్ లో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులకు జరిపిన దాడిలో గాయపడిన బీఆర్ఎస్ నాయకులను పరామర్శించడానికి బీఆర్ఎస్ పార్టీ బీసీ ఎమ్మెల్యేలు, నేతలు మల్కాజిగిరి శుక్రవారం వచ్చారు. కాంగ్రెస్ నాయకుల చేసిన దాడిలో గాయపడ్డ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త రాము యాదవ్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు చిన్నా యాదవ్, జేఏసీ వెంకన్నను తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, పద్మారావు గౌడ్, గంగుల కమలాకర్, మధుసూదనాచారి, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మర్రి రాజశేఖర్ రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా తలసాని మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోటములు సహజమని, మల్కాజిగిరి ఎమ్మెల్యేగా మర్రి రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించుకున్నారన్నారు. బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం దేశంలో ఎక్కడాలేదని, బోనాల పండుగలు జరుపుకునేవారు ఎక్కడ కూడా చందాలు వసూలు చేయవద్దని బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎవ్వరికైనా ప్రోటోకాల్ అనేది ఒక గౌరవ ప్రదమైనదన్నారు. చెక్కుల పంపిణీ విషయంలో అందరూ ప్రోటోకాల్ పాటిచాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెప్పారని, అయినా వారికి స్థానం ఇవ్వకుండా, వేము ఓడిపోయామని, వీళ్లమీద దాడులు చేసి చంపేసే ప్రయత్నం చేస్తామంటే ఊరుకునే సమస్య లేదన్నారు. కొట్లాడుకొనుడు, కొట్లాటనే పరిష్కారమంటె బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు. హైద్రాబాద్ లో ఇలాంటి సంఘటనలు జరగటం కారణంగా తెలంగాణ రాష్ట్రానికి చెడ్డపేరు వస్తుందని, తద్వారా నగరానికి పెట్టుబడులు రావన్నారు.

**ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ..**
మల్కాజిగిరిలో నివసించే పేద మధ్యతరగతి ప్రజలపై మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే తన కుమారుడు ఇద్దరు కలిసి రౌడీయిజం చలాయిస్తున్నారని, ఇదే కాంగ్రెస్ పాలనలో ప్రజలకు జరిగే న్యాయమన్నారు. మల్కాజిగిరిలో ఇంత జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని, దెబ్బలు తిన్న బీఆర్ఎస్ కార్యకర్తల పైనే కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. నగరంలో రౌడీయిజంకు అడ్డు అదుపు లేదని, మరో నయీం లాగ మైనంపల్లి వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులను పోలీసులు పట్టించుకోవడం లేదని, స్టేట్ స్టేట్ డీజీపీ అసలు ఏం చేస్తున్నారని, ఇది రౌడీల పాలన? ప్రజా పాలన? దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు.
కాంగ్రెస్ పాలనలో బ్రాండ్ హైద్రాబాద్ సర్వనాశనం అయిందని, కేసీఆర్, కేటీఆర్ ను ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారని, దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, మైనంపల్లి మల్కాజిగిరిలో గుండా రాజకీయం చేస్తున్నారని మండి పడ్డారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి మాట్లాడుతూ.. మల్కాజిగిరి ఘటనలో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేయడం పిరికి చర్యన్నారు. ఇలాగే దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, ప్రజాస్వామ్యలో దాడులకు తావు లేదని, దాడులకు సీఎం బాధ్యత వహించాలని, పోలీసులు అధికారులు రూలింగ్ పార్టీకి కొమ్ము కాస్తున్నారన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, రాబోయేది తమ ప్రభుత్వమేనని గుర్తు పెట్టుకోవాన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీసీలపై దాడులను సహించమని, బీసీలు తిరగబడితే సహించరని, మా కార్యకర్తలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, దానివల్ల తీవ్రపరిణాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించారు.

## అమ్మవారి ఫలహారపు బండి ఊరేగింపుకు ఆహ్వానం



అమ్మవారి ఫలహారం బండి పూజ కు రావాలని బిజెపి సీనియర్ నాయకుడు మేకల సారంగపాణిని ఆహ్వానించారు. అమ్మవారి పూజకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ గిరి, అంబాల రాజేశ్వరరావు, నరేష్, మేకల హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త శ్రీకాంత్ గంగపుత్ర ను అమ్మవారి పూజకు ఆహ్వానించారు.

## టీచర్ల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు



**తొర్రూరు, విశాలభారతి:**
టీచర్ల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. తొర్రూరు మండలంలోని గుర్తూరు హై స్కూల్, పిఎస్, మోడల్ స్కూల్ తోపాటు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయల పెండింగ్ సమస్యలైనా సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ రూల్స్ సాధన, నగదు రహిత వైద్య సేవలు, 317 జీఓ సమస్యల సాధనకు, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ అంశాలు, మెడికల్ రియంబర్స్మెంట్ మరియు జీరో వన్ జీరో సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలల సంరక్షనకి అంకితమై సమరశీల ఉద్యమాలకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, గుంటుక శ్రీనివాస్, ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన చైర్మన్



**తిరుమలగిరి, విశాలభారతి:**
రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను శనివారం నాడు తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకు కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో నూతన రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రారంభించారని అని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం మంజూరు చేయు విధంగా తమ ప్రభుత్వం రేషన్ కార్డుల తో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షేక్ జాన్ మమ్మద్,ఎండి ఆఫీజ్మోహన్, యాదగిరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బోనాలకు రావాలని సాయిబాబాకు ఆహ్వానం



**సికింద్రాబాద్, విశాలభారతి:**
మెట్టుగూడ డివిజన్ పరిధిలోని చింత బావి నల్ల పోచమ్మ ఆలయంలో జరిగే బోనాలకు రావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త నాగులూరు సాయిబాబాకు ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ నాయక్, శ్రీకాంత్, కవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అభివృద్ధి సాధించాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- పెద్ద షాపూర్‌లో మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
మహిళలు ఆర్థిక స్వావలంబనతో అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం శంషాబాద్ మండలంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు (మహిళా సమాఖ్యలకు) ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు పెద్ద షాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. శంషాబాద్ మండలం పరిధిలోని 983 మహిళా సమాఖ్యలకు మొత్తం 90 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వారు వ్యాపారాలు చేసి స్వయం అభివృద్ధి సాధించేందుకు ప్రోత్సహిస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో జోజప్ప, డీపీఎం జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ఉల్లాస్, ఎంపీడీవో మున్ని, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి తన్వి రాజ్, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



**తొర్రూరు, విశాలభారతి:**
ఫతేపురం గ్రామంలో జనవికాస ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ హాస్పిటల్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ మాట్లాడుతూ.. మహిళలకు చాలా రకాల అనారోగ్య సమస్యలు సర్వికల్ క్యాన్సర్ రకరకాల క్యాన్సర్లు వస్తున్నాయి కాబట్టి ఎప్పటికప్పుడు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా డాక్టర్ల పర్యవేక్షణ చేయించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని గ్రామంలోని మహిళలకు ఉన్న అనారోగ్య సమస్యలను చూపించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుధాకర్,కోఆర్డినేటర్ సరిత హాస్పిటల్ యాజమాన్యం సుభాష్ కృష్ణవేణి, స్రవంతి రాజేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య పరిపాలనపై అవగాహన

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని లక్కారం తెలంగాణ మోడల్ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిపాలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల క్యాబినెట్ కొరకై హెడ్బాయ్,హెడ్ గర్ల్,కల్చరల్ సెక్రటరీ,స్పోర్ట్స్ సెక్రటరీ,తదితర శాఖలకు సంబంధించి ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిపాలన పై అవగాహనందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అధికార సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని దుర్గా నగర్ కాలనీ లో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీవాసులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పూర్తి స్థాయి లో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి కార్పొరేటర్ కి విజ్ఞప్తి చెయడంతో కార్పొరేటర్ మాట్లాడుతూ... దుర్గా నగర్ లో పూర్తి స్థాయిలో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణానికి ఎస్టిమేషన్స్ రూపొందించినప్పటికీ నిధుల కొరత వల్ల దశలవారీగా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, వీలైనంత త్వరగా పూర్తి స్థాయిలో డ్రైనేజ్ సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**నార్కట్ పల్లి, విశాలభారతి:**
నందిపేట్ మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. పోతరాజుల విన్యాసాలు, చిన్నారుల నృత్యాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. బోనాల పండుగ విశిష్టతను ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వీరయ్య, డీను ప్రభాకర్, ప్రైమరీ ఇంచార్జ్ ధనలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మాధవి,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, విశాలభారతి:**
అర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ సమావేశం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళలు, బోదకా లు,టిబి వ్యాధిగ్రస్తులు,వికలాంగులు,కల్లుగీత కార్మికులు,చేనేత కార్మికులు పెన్షన్లకు అప్లై చేయడం జరిగిందని అయన అన్నారు. అధికారుల చుట్టూ అనేకమార్లు తిరిగిన పెన్షన్లు సాంక్షన్ చేయడం లేదని. రాష్ట్రంలోని పేదలను అధికార పార్టీ ఇబ్బందికి గురి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్న అతి గతి లేదని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గోశిక కరుణాకర్,మాట్లాడుతూ ఈనెల 29న మంగళవారం రోజున లింగారెడ్డిగూడెం లో ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా వర్క్ షాప్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,అవ్వాలి రామేశ్వరి,నాయకులు బండారు నరసింహ,చీర్క సంజీవరెడ్డి, బత్తుల దాసు, చీరక అలివేలు, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య,పొట్ట శ్రీను,చికూరి ఈ దయ,తూర్పునూరి మల్లేశం,జంగయ్య, కొండే శ్రీశైలం,సిహెచ్ పాండు,సప్పిడి శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థిక పథంలో నడవాలి

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 48 వ రోజు పురపాలక సంఘం చౌటుప్పల్ నందు స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు వారు తయారు చేసిన అనేక రకాల హోమ్ ఫుడ్ ఐటమ్స్, సంఘాల సభ్యులు చేతుల మీదుగా తయారు చేసిన ఉత్పత్తులు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ వెంకట్రామ్ రెడ్డి పాల్గొని స్వీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడవాలని,మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులు కొనుగోలు చేసి ఆర్థికంగా ఎదగాలని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారిలో ఉత్సాహం ఎక్కువ అవుతుందని,వాళ్ళ ఉత్పతులు ఎక్కువ పబ్లిసిటీ అవుతుందని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి,టీఎంసీ కవిత,ఆఫీస్ స్టాఫ్,ఆర్పీలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.